# ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వ కృషి




ఎల్లారెడ్డిపేటలో బీఆర్ఎస్‌కు మద్దతు పలుకుతున్న ముస్లిం మైనార్టీలు

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య
- ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 27: ముస్లిం మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్టార్ పంక్షన్ హాల్‌లో ముస్లిం సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు షేక్ సాదుల్లా ఆధ్వర్యంలో జరిగిన ముస్లింల ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ సంఘం నేతలు మాట్లాడుతూ ఆర్థికంగా వెనకబడిన తమ వర్గాల కోసం మైనార్టీ గురుకులాలు, కుట్టుమిషన్ల అందజేత, మైనార్టీ బంధు లాంటి పథకాలు తెచ్చి తమకు భరోసా ఇచ్చిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్సే అంటూ కొనియాడారు. ఇక్కడ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు జబ్బార్, మాజీ సభ్యుడు హసన్, ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాష్, మైనార్టీ యూత్ వింగ్ అధ్యక్షుడు ఎస్‌డీ షరీఫ్, నాయకులు మజీద్, గౌస్, జాఫర్, బండారి బాల్‌రెడ్డి, పరశురాములు, నర్సింలు, నంది కిషన్ ఉన్నారు.

# బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు



సిరిసిల్ల టౌన్: బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో నేతలు చీటి నర్సింగరావు, గూడూరి ప్రవీణ్, జిందం చక్రపాణి

సిరిసిల్ల టౌన్, నవంబర్ 27: సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్, సిరిసిల్ల పట్టణ స్వర్ణకారుల సంఘం సభ్యులు జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో కేటీఆర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో సిరిసిల్ల మిల్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నంబర్ వన్ ఆటో యూనియన్ సభ్యులు బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా రాష్ట్ర నేత చీటి నర్సింగరావు, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్ వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సిరిసిల్ల మిల్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గుట్ల ప్రకాశ్, నంబర్ వన్ ఆటో యూనియన్ అధ్యక్షుడు వేముల గణేశ్, ఆయా సంఘాల కార్యవర్గ సభ్యులు ఉన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

### రామన్నకే జిల్లెల్ల బేడ బుడిగ జంగాల మద్దతు

సిరిసిల్ల రూరల్, నవంబర్ 27: తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలోని బెడ బుడిగ జంగ సంఘం సభ్యులు మంత్రికేటీఆర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసిన పత్రాన్ని సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, పుర్మాణి రాంలింగారెడ్డికి అందజేశారు. ఇక్కడ అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్, వెంకటేశ్, ప్యాక్స్ చైర్మన్ కొడూరి భాస్కర్‌గౌడ్, అబ్బాడి తిరుపతిరెడ్డి, సతీశ్‌రెడ్డి, సంఘ సభ్యులు ఉన్నారు.



సిరిసిల్ల రూరల్: సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు మధుకు తీర్మాన పత్రాలను అందజేస్తున్న బుడిగ జంగాల సభ్యులు

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- కాంగ్రెస్ గెలిస్తే 3 గంటలే కరెంట్
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- కొడిమ్యాల మండలంలో ఎన్నికల ప్రచారం

కొడిమ్యాల, నవంబర్ 27: చొప్పదండి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హామీ ఇచ్చారు. మండలంలోని రామారావుపేట, నాచుపల్లి, డబ్బుతిమ్మాయపల్లి, రామ్‌సాగర్, శనివారంపేట, చింతల్లపల్లి, హిమ్మత్‌రావుపేట, కొడిమ్యాల, పూడూర్, ఆరెపల్లి గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు రైతులకు మూడు గంటల కరెంట్ ఇస్తామని చెబుతున్నారని, 3 గంటల కరెంట్‌తో 20 గుంటల మడి పారదన్నారు. ఎన్నికల ముందు వచ్చిపోయే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మవద్దని కోరారు. తాను స్థానికుడినని, స్థానిక సమస్యలు తనకు తెలుసని చెప్పారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. 60 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు చేసింది ఏమీ లేదన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తకు ఓటు వేసి గెలిపించాలన్నారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెల్లరేషన్ కార్డులు, పింఛన్లు, గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు లేని వారికి ఇండ్లు, 400కే గ్యాస్ సిలిండర్, కార్డు ఉన్న ప్రతి ఇంటికీ సన్న బియ్యం అందించనున్నట్లు వివరించారు. కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అన్నారు. చెప్యాల గ్రామానికి చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మేన్నేని స్వర్ణలత, జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్లు మేన్నేని రాజనర్సింగరావు, పొలు రాజేందర్, బండ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, వైస్ ఎంపీపీ ప్రసాద్, సర్పంచులు ఏలేటి మమత-నర్సింహారెడ్డి, పెద్ది కవిత-రవికుమార్, అంబటి లత-తిరుమలేశ్, బందరు ఎల్లవ్వ, మల్యాల మహిపాల్, భూక్యా బొజ్జనాయక్, తునికి నర్సయ్య, ఏగుర్ల తిరుపతి, ఎంపీటీసీ సభ్యులు సామల్ల లక్ష్మణ్, చీకట్ల సింధు-మహేశ్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు నసిరొద్దీన్, నాయకులు బొడ్డు రమేశ్, గుగులోత్ వినోద్‌నాయక్, రేకులపల్లి తిరుపతిరెడ్డి, సురుగు శ్రీనివాస్, ఐత గణేశ్, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, కొత్తూరి స్వామి, ప్రభుదాస్, కాయిత రాజు, నేరెళ్ల మహేశ్, బండపల్లి అంజన్‌కుమార్, రొడ్డ శరత్, గోలి ఐలయ్య, లక్ష్మీనర్సయ్య, లింగారెడ్డి, అజయ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

### సొంతగూటికి ధనాల దేవయ్య



దేవయ్యను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జడ్పీటీసీ లక్ష్మణ్‌రావు

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 27: మడలంలోని అగ్రహారం గ్రామానికి చెందిన బీజేపీ గ్రామాధ్యక్షుడు ధనాల దేవయ్య తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. ఎల్లారెడ్డిపేటలో సోమవారం జడ్పీటీసీ లక్ష్మణ్‌రావు గులాబీ దేవయ్యకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇక్కడ ఎంపీపీ పిల్లి రేణుక, మునిగె దేవయ్య, పదిర దేవయ్య, పొన్నవేణి బాలు, ధనాల ఉప్పలయ్య ఉన్నారు.

### స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాలి

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 27: గ్రామాల్లో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకునే వాతావరణం ఉండాలని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. సోమవారం ఎల్లారెడ్డిపేటలో కేంద్ర సాయుధ బలగాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు, ఎన్నికల తర్వాత ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చూడాలన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లో రూట్ బందోబస్తు, స్ట్రాంగ్‌రూం వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి చెక్‌పోస్టు వద్ద పటిష్ట నిఘా ఉంచి ముమ్మర తనిఖీలు చేయాలని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో కవాతు నిర్వహించి ప్రజలకు భద్రతాభావాన్ని కల్పించామన్నారు. డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ రమాకాంత్, బీఎస్ఎఫ్ అధికారులు ఉన్నారు.

### ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి తిరునాళ్లు

రుద్రంగి, నవంబర్ 27: మండల కేంద్రంలోని ప్రహ్లాద పర్వతంపై వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం తిరునాళ్లు(జాతర), నాగవెల్లి మహోత్సవం కనుల పండువగా జరిగింది. ఆలయం నుంచి స్వామి వారి ఉత్సవమూర్తులను మేళతాళాల మధ్య పల్లకీలో పురవీధుల గుండా ఊరేగించగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ కొమురె శంకర్ తెలిపారు. స్వామి వారిని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం దర్శించుకున్నారు. సాయంత్రం స్వామి వారి నాగవెల్లి నిర్వహించగా భక్తులు, ప్రజాప్రతినిధులు హాజరై తిలకించారు. రాత్రి నిత్యవైష్ణవులతో ఏర్పాటు చేసిన యక్షగానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రుద్రంగితో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఎస్ఐ రాజేశ్, పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

### సజావుగా పోస్టల్ బ్యాలెట్

కలెక్టరేట్, నవంబర్ 27: ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది 1676 మంది తమ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఫెలిసిటేషన్ కేంద్రాల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అత్యవసర సర్వీసులో ఉన్న సిబ్బంది మొత్తం 39 మందికిగాను ఏడుగురు ఓటు వేశారు. ఈ నెల 29 వరకు సిరిసిల్ల, వేములవాడ ఫెలిసిటేషన్ కేంద్రాల్లో ఎన్నికల విధుల్లో ఉండే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. జిల్లాలో ఇద్దరు జర్నలిస్టులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### పకడ్బందీగా ఎన్నికల సామగ్రి పంపిణీ

కలెక్టరేట్, నవంబర్ 27: ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఎన్నికల సామగ్రిని పంపిణీ కేంద్రాలకు పక్కాగా పంపిణీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. సోమవారం సిరిసిల్ల ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామగ్రి పంపిణీ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సామగ్రిని తరలించే సిబ్బంది వాహనాలు సులభంగా వచ్చి వెళ్లేలా సరైన పార్కింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక్కడ జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, రిటర్నింగ్ అధికారులు ఆనంద్‌కుమార్, మధుసూదన్, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ఘనంగా రథోత్సవం

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 23: మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఆలయకమిటీ అధ్యక్షుడు గడ్డం జితేందర్, వైస్ చైర్మన్ గంట వెంకటేశ్, పండితులు బీటుకూరి నవీన్‌చారి, గోపాల్‌చారి, ఆలయకమిటీ సభ్యులు ఉన్నారు.